# ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- మాడ్గులపల్లి, తిప్పర్తి మండలాల్లో ఎన్నికల ప్రచారం



తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పక్కన మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్

మాడ్గులపల్లి, నవంబర్ 16: ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నల్లగొండ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇందుగుల, చెరువుపల్లి, దాచారం, కొత్తగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. నిరంతర విద్యుత్ అందించిన సీఎం కేసీఆర్ రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు దేశానికి, రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండని కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డికి నియోజకవర్గంలో ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నా రు. 20 ఏండ్లుగా ఎండిపోయిన ఇందుగుల చెరువులో నీటిని నింపి రైతులకు ఆసరాగా నిలిచానని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రకారం సౌభాగ్యలక్ష్మి పథకంతో మహిళలకు రూ.3 వేల భృతి అందించడంతో పాటు వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలకు పెంచే బాధ్య త సీఎం కేసీఆర్ తీసుకుంటారన్నారు. నన్ను ఓడి ంచేందుకు కాంగ్రెస్ నాయకులు స్వతంత్ర అభ్యర్థులను బరిలో దించారని, ఏదిఏమైనా ఈ ఎన్నికల్లో గెలుపు నాదేనన్నారు ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే తనను ప్రజలు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీపీ పోకల శ్రీవిద్యా రాజు, వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలతాశ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సర్పంచులు బొర్రాజు సైదమ్మా సైదులు, సింగం శివ, నాయకులు గాదె వెంకట్‌రెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, దర్శనం రాంబాబు, కట్టా దామోదర్‌రెడ్డి, పోడూ రి శ్రీను, కోల ఎల్లయ్య, రాంబాబు, ఏడుకొండలు, నరేందర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి పాల్గొన్నారు.



మాడ్గులపల్లి : ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## ఆవాస గ్రామాలు అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

తిప్పర్తి : ఆవాస గ్రామాలను పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిలార్‌మియాగూడెం, గంగన్నపాలెం, కాశివారిగూడెం, రాయినిగూడెం, జొన్నగడ్డలగూడెం, అంతయ్య గూడెం గ్రామా ల్లో గురువారం ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రకృతి వనంతో పల్లెలు పచ్చదనంతో పరిఢవిల్లుతున్నాయన్నారు. నాయకులు డబ్బులకు అమ్ముడు పోయినా ప్రజలు మాత్రం బీఆర్ ఎస్ వైపే ఉన్నారన్నారు.

# మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ పూర్తి

నల్లగొండ, నవంబర్ 16 : ఎన్నికల విధుల్లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎన్నికల పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యం, ఆర్ కన్నన్, అవినాశ్ చంపావత్ ఆధ్వర్యంలో మైక్రో అబ్జర్వర్లకు గురువారం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఆయా నియోజక వర్గాలకు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు జిల్లాలో పని చేస్తున్న 417 మంది ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా నియమించినట్లు తెలిపారు. వారిలో నివాస స్థలాన్ని, ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని కాకుండా మిగిలిన వారిని కేటాయించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి భిక్షపతి, అసిస్టెంట్ అధికారి గణపతి రావు, శిక్షణ నోడల్ అధికారి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

నల్లగొండ, నవంబర్ 16 : సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 15న ఉపసంహరణ పూర్తి అయినందున గురువారం ఫామ్ 7(ఏ) కింద నల్లగొండ నియోజక వర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు పేర్లు, ఫొటోలు, వారి ఇంటి వివరాలు, గుర్తులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి విడుదల చేశారు. నల్లగొండ నియోజక వర్గంలో మొత్తం 39 నామినేషన్లు రాగా అందులో మూడు స్క్రూటీనిలో పోగా ఐదుగురు అభ్యర్థుల ఉపసంహరించుకున్నారు. దాంతో మిగిలిన 31 మంది అభ్యర్థుల గుర్తులను ఆర్వో విడుదలు చేశారు. 31 మందిలో 12 మంది జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీలు కావడంతో వారికి ఆ పార్టీ గుర్తునే ప్రకటించిన ఆర్వో మిగిలిన 19 మంది స్వతంత్ర అభ్యర్థులకు వేరు వేరు గుర్తులను కేటాయించింది.

### ప్రధాన అభ్యర్థుల గుర్తు వివరాలు

| అభ్యర్థిపేరు | పార్టీ | గుర్తు |
|---|---|---|
| 1.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి | కాంగ్రెస్ | హస్తం |
| 2.కంచర్ల భూపాల్ రెడ్డి | బీఆర్‌ఎస్ | కారు |
| 3.మాదగోని శ్రీనివాస్‌గౌడ్ | బీజేపీ | కమలం |
| 4.ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి | సీపీఎం | సుత్తి కొడవలి నక్షత్రం |
| 5.కంచర్ల ఆనంద్ రెడ్డి | డీఆర్‌పీ | చపాతీ రోలర్ |
| 6.గోపాల్ స్వామి దేశగాని | జనతా కాంగ్రెస్ | గిఫ్ట్ ప్యాక్ |
| 7.చెడుబుద్ది రమేష్ | ప్రజా ఏక్తా పార్టీ | ప్రెజర్ కుక్కర్ |
| 8.తవిటి సంతోష | ఎన్ఆర్‌సీపీ | వజ్రం |
| 9.పగడాల భిక్షపతి | బీసీవైపీ | గన్నా కిసాన్ |
| 10.పిల్లి రామరాజు | ఏఎఫ్ బీ | సింహం |
| 11.పీ శంకరయ్య | ధర్మ సమాజ్ పార్టీ | బ్యాటరీ టార్చ్ |
| 12.మెరుగు వెంకటేశ్వర్లు | యుగతులసి పార్టీ | రోడ్డు రోలర్ |

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నార్కట్‌పల్లి, నవంబర్ 16 : ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ జిల్లాలో ఇప్పటివరకు 28,262 మంది రైతుల నుంచి 21,0000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 186 కోట్లు జ మ చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేసి రైతులకు త్వరగా డబ్బులు అందేలా చేయాలని సూచించారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు

# ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

నల్లగొండ సిటీ, నవంబర్16 : ఆర్‌టీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు,కండక్టర్లకు ఆర్ఎం శ్రీదేవి, ఆర్టీఓ అధికారి సురేశ్‌రెడ్డి గురువారం అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. నల్లగొండ డిపోను జీరో యాక్సిడెంట్ డిపోగా నిలుపాలన్నారు.ఆర్ఎం శ్రీదేవి మాట్లాడుతూ 100 రోజుల ఫెస్టివల్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగస్తులకు సూచించారు. కార్యక్రమంలో డీఎం రాంమోహన్‌రెడ్డి ప్రభాకర్ పాల్గొన్నారు



నల్లగొండ: డ్రైవర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న ఆర్ఎం శ్రీదేవి, ఆర్డీఓ

## ఆదర్శ ఉద్యోగులకు సన్మానం

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి డిపోలో పని చేస్తున్న ఉత్తమ ఉద్యోగులను డిపో మేనేజర్ వెంకటమ్మ గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. అక్టోబర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, పీహెచ్‌బీ డ్రైవర్లకు ఆదర్శ ఉద్యోగులుగా ఎంపిక చేసుకొని వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సన్మాన గ్రహీతలు డి.సుజాత, రాధిక, పద్మావతి, శ్రీనివాస్, అనిల్‌కుమార్, స్వామి, లక్ష్మణ్, ఇంతియాజ్ ఉన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, ట్రాఫి క్ సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి: సిబ్బందిని సన్మానిస్తున్న మేనేజర్ వెంకటమ్మ

## నేడువిద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, నవంబర్ 16: నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలపివేస్తున్నట్లు ఏడీ శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు గొల్లగూడ, పెద్దబండ, కలెక్టరేట్, బీటీఎస్, ప్రకాశం బజారు, మిర్యాలగూడరోడ్డు, పద్మావతికాలనీ, క్రాంతినగర్, తిరుమలనగర్, పద్మానగర్, విద్యుత్‌కాలనీ, మీర్‌బాగ్‌కాలనీ, వీటీకాలనీ, రాఘవేంద్రకాలనీ, హైదరాబాద్ రోడ్డు, రవీంద్రనగర్, బీట్‌మార్కెట్, శివాజీనగర్, ఎన్‌జీ కాలనీ, క్లాక్‌టవర్, రామగిరి రోడ్డు, కనకదుర్గకాలనీ, శ్రీనివాసానగర్, సావర్కర్‌నగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో చెట్లు తొలగించనందున సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

రామగిరి, నవంబర్ 16 : ఓటు హక్కు వినియోగంపై జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు అమ్ముకోవద్దని పోస్టర్లు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్ చొల్లెటి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు విలువను వివరించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , కొంక అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# అలరించిన అన్నమాచార్య సంకీర్తన

రామగిరి, నవంబర్ 16: నల్లగొండ లోని సీతారామచంద్రస్వామి ఆలయ కల్యాణమండపంలో గురువారం రాత్రి నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తనలు అలరించాయి. ఈ సంకీర్తనల నిర్వహణదారుడు, గతేడాది జాతీయ ఉత్తమ సినిమా విమర్శక అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత విద్వాంసుడు డాక్టర్ ఎం.పురుషోత్తమచార్యులను అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు బొల్ల వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపిక అందచేశారు. అనంతరం రాపోలు రమణమ్మ చేసిన అన్నమాచార్య కీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు, అన్నమాచార్య భక్తులు పాల్గొన్నారు.



పురుషోత్తమచార్యులకు సన్మానం